ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 24.06.2026 సమయం:12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. స్థిరమైన ఆర్థిక వ్యవస్థలను నిర్మించడానికి, సుస్థిర అభివృద్ధిని వేగవంతం చేయడానికి బహుపాక్షిక సహకారం అవసరమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పిలుపునిచ్చారు.
2. అమెరికా సుంకాల విధానంలో కుదిరిన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద ముసాయిదాను పునర్వ్యవస్థీకరించడానికి భారత్, అమెరికా ఉన్నత స్థాయి వాణిజ్య చర్చలను ప్రారంభించాయి.
3. 2025-26లో కేంద్రీయ విద్యాలయాల కోసం నిర్వహించిన 36వ జాతీయ యువ పార్లమెంట్ పోటీల బహుమతుల ప్రదానోత్సవం రేపు న్యూఢిల్లీలో జరుగుతుంది.
4. కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల్లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది.

-----------------------------------

**SITHARAMAN- GROWTH SUMMIT**

స్థిరమైన ఆర్థిక వ్యవస్థలను నిర్మించడానికి, సుస్థిర అభివృద్ధిని వేగవంతం చేయడానికి బహుపాక్షిక సహకారం అవసరమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పిలుపునిచ్చారు. ఆర్థిక వ్యవహారాల పై న్యూఢిల్లీలో జరిగిన సదస్సులో మంత్రి మాట్లాడుతూ... పరస్పర అనుసంధానమున్న ఈ ప్రపంచంలో శ్రేయస్సు, సవాళ్లు అందరికీ సమానంగానే ఉన్నప్పటికీ, సంఘర్షణలు, అనిశ్చితి వల్ల కలిగే పరిణామాలు అభివృద్ధి చెందుతున్న దేశాల పైనే ఎక్కువగా ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి సమన్వయంతో కూడిన ప్రపంచవ్యాప్త చర్యలు అవసరమని

పునరుద్ఘాటించారు. అన్ని సమస్యలు ఒకేలా ఉండవని, కొన్ని జనాభా వివరాలు, అభివృద్ధి దశలు, వనరుల లభ్యత - ఆర్థిక నిర్మాణాలలో ఉన్న తేడాలను ప్రతిబింబిస్తాయని అన్నారు. దేశ వృద్ధి ప్రధానంగా దేశీయ డిమాండ్ ఆధారంగా సాగుతోందని, దీనికి మార్కెట్ ఆధారిత మార్పిడి రేటు మద్దతుగా నిలుస్తోందని ఆర్థిక మంత్రి తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో భారత్ ఒకటని, దేశ జీడీపీ వృద్ధి రేటు సుమారు ఏడు శాతంగా ఉంటుందని అంచనా వేసినట్లు మంత్రి తెలిపారు.

ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో భారత్, బ్రెజిల్, చైనా, కెన్యా, దక్షిణ కొరియా వంటి జి-7 దేశాలతో పాటు అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాల నాయకులు, అంతర్జాతీయ ద్రవ్య నిధి ప్రతినిధులు పాల్గొన్నారు.

**NSD**

---------------------------

**REV. GOYAL-USTR MEET**

అమెరికా సుంకాల విధానంలో వచ్చిన మార్పుల వల్ల ఈ ఏడాది ప్రారంభంలో కుదిరిన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద ముసాయిదాకు ఆటంకం కలగడంతో, దానిని పునర్వ్యవస్థీకరించడానికి భారత్, అమెరికా ఉన్నత స్థాయి వాణిజ్య చర్చలను ప్రారంభించాయి. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ నిన్న న్యూఢిల్లీలో అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమీసన్ గ్రీర్, భారత్ లో అమెరికా రాయబారి సెర్గియో గోర్‌లతో సమావేశమయ్యారు.

వర్తక భాగస్వామ్య దేశాల నుండి వచ్చే దిగుమతులపై వాషింగ్టన్ విధించిన 10 శాతం తాత్కాలిక సుంకం గడువు జూలై 24తో ముగియనుంది. ఈ లోపే ఒక తాత్కాలిక వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయాలని ఇరుపక్షాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. అంతకుముందు ఫిబ్రవరి 20న, అమెరికా సుప్రీంకోర్టు భారీ సుంకాలను రద్దు చేసింది. దీనివల్ల అమెరికా యంత్రాంగం 'ట్రేడ్ యాక్ట్ లోని సెక్షన్ 122' కింద ఫిబ్రవరి 24 నుండి ప్రారంభమయ్యేలా 150

రోజుల పాటు అన్ని దేశాలపై తాత్కాలికంగా 10% సుంకాన్ని విధించింది, ఈ గడువు జూలై 24న ముగియనుంది.

**NSD**

**---------------------------**

**REV JAISHANKAR-PASSPORT DIVAS**

ఈరోజు 14వ పాస్‌పోర్ట్ సేవా దివస్ జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ దేశ, విదేశాల్లోని పాస్‌పోర్ట్ అధికారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. 'సురక్షిత పాస్‌పోర్ట్, సుగమ సేవ, సశక్త్ నాగరిక్' అనే దూరదృష్టితో పాస్‌పోర్ట్ సేవల వితరణను మరింత వేగంగా, పారదర్శకంగా, సులభంగా అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని డాక్టర్ జైశంకర్ చెప్పారు. పాస్‌పోర్ట్ సేవా కార్యక్రమం 2.0 అమల్లోకి తీసుకురావడం, చిప్ ఆధారిత ఈ-పాస్‌పోర్ట్ ల పరిచయం, కొత్త పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలు, పోస్టాఫీసు పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల ప్రారంభం, రికార్డు స్థాయిలో పాస్‌పోర్ట్ ల జారీ వంటి చర్యలు ప్రయాణ సౌలభ్యాన్ని పెంపొందిస్తున్నాయని, ప్రపంచవ్యాప్త అవకాశాలను విస్తరిస్తున్నాయని, అలాగే ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తున్నాయని జైశంకర్ తెలిపారు.

**NSD**

**---------------------------**

**YOUTH PARLIAMENT-PRIZE DISTRIBUTION**

కేంద్రీయ విద్యాలయాల కోసం నిర్వహించిన 2025-26 36వ జాతీయ యువ పార్లమెంట్ పోటీల బహుమతుల ప్రదానోత్సవం రేపు న్యూఢిల్లీలో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘువాల్ అధ్యక్షత వహించి, విజేతలైన విద్యార్థులకు, విద్యాలయాలకు బహుమతులు అందజేస్తారు.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గత 38 ఏళ్లుగా కేంద్రీయ విద్యాలయాలలో యువ పార్లమెంట్ పోటీలను నిర్వహిస్తోంది. 2025-26 లో దేశవ్యాప్తంగా కేంద్రీయ విద్యాలయ

సంఘటన్‌కు చెందిన 25 ప్రాంతాలలో విస్తరించి ఉన్న 200 విద్యాలయాల మధ్య నిర్వహించారు. యువతలో క్రమశిక్షణ, సహనం, అభిప్రాయాలను సరైన రీతిలో వ్యక్తపరచడం, ప్రజాస్వామ్య జీవన విధానానికి సంబంధించిన ఇతర సద్గుణాలను పెంపొందించడమే ఈ యువ పార్లమెంట్ పథకం ముఖ్య ఉద్దేశ్యం.

**NSD**

**---------------------------**

**NITI AAYOG REPORT**

గత త్రైమాసికంలో భారత్ మొత్తం వాణిజ్యం 5.4 శాతం వృద్ధి చెందిందని నీతి ఆయోగ్ వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ అశోక్ కుమార్ లాహిరి తెలిపారు. న్యూఢిల్లీలో ట్రేడ్ వాచ్ క్వార్టర్లీ నివేదిక తాజా సంచికను విడుదల చేసిన సందర్భంగా డాక్టర్ లాహిరి ఈ విషయాన్ని వెల్లడించారు. గత త్రైమాసికంలో భారతదేశ ఎగుమతులు 1.84 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నాయని, అలాగే దిగుమతులు 6.5 శాతం పెరిగాయని ఆయన చెప్పారు. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితుల గురించి మాట్లాడుతూ, ఆ సంక్షోభం తాత్కాలికమేనని పేర్కొన్న ఆయన, త్వరలోనే ప్రపంచంలో శాంతి నెలకొంటుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

**BYTE ASHOK KUMAR LAHIRI**

**NSD**

**---------------------------**

**INDIAN EMBASY IRAN- ADVISORY**

ఇరాన్‌లో భద్రతా పరిస్థితి మెరుగుపడుతున్న నేపథ్యంలో, టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం - భారతీయుల కోసం సవరించిన ప్రయాణ మార్గదర్శకాలను జారీ చేసింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు భారతీయులు ఇరాన్‌కు అవసరమైతే తప్ప ప్రయాణించరాదని ఎంబసీ పేర్కొంది. ప్రస్తుతం ఇరాన్‌లో నివసిస్తున్న భారతీయులతో పాటు, అనివార్య కారణాల వల్ల ఇరాన్ లో చిక్కుకుపోయిన ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, సూచించింది. ప్రస్తుతం ఇరాన్‌లో ఉన్న భారతీయులు, అక్కడికి వెళ్లాలని యోచిస్తున్న

వారందరూ తమ వివరాలను ఎంబసీలో నమోదు చేసుకోవాలని రాయబార కార్యాలయం సూచించింది.

**NSD**

**--------------------------**

**IMD-WEATHER**

రాగల రెండు రోజుల్లో మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ లోని కొన్ని ప్రాంతాల్లోకి నైరుతి రుతుపవనాలు మరింత ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే మూడు రోజుల్లో కర్ణాటక, కొంకణ్, గోవా పరిసర ప్రాంతాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. అస్సోం, మేఘాలయ, కర్ణాటక, మధ్య మహారాష్ట్ర, ఒడిశా, పశ్చిమ బెంగాల్, సిక్కిం, **తెలంగాణ** రాష్ట్రాల్లో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అలాగే ఢిల్లీ, పంజాబ్, హర్యానా, చండీగఢ్, బిహార్, రాజస్థాన్, జార్ఖండ్, జమ్మూ కాశ్మీర్, లద్దాఖ్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురవచ్చని తెలిపింది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, మాహే, కొంకణ్, గోవా, లక్షద్వీప్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, అండమాన్ నికోబార్ దీవులలో కూడా ఈరోజు ఇటువంటి వాతావరణ పరిస్థితులే ఉండవచ్చని పేర్కొంది.

మరోవైపు, తూర్పు మధ్యప్రదేశ్, తూర్పు ఉత్తరప్రదేశ్, విదర్భ ప్రాంతాలలో రేపటి వరకు తీవ్రమైన వడగాల్పులు కొనసాగే అవకాశం ఉందని ఆశాఖ తెలిపింది.

**NSD**

**--------------------------**

**SJ:SWATI MP-I 24.06.2026**

**SITHARAMAN- GROWTH SUMMIT**

Union Finance Minister Nirmala Sitharaman has called for stronger

multilateral cooperation to build resilient economies, accelerate sustainable development and ensure inclusive growth. Addressing the Global Convergence for Growth Summit virtually in New Delhi yesterday the Minister said that while prosperity and challenges are shared in an interconnected world, the consequences of conflicts and uncertainty fall disproportionately on developing countries and the Global South. She stressed that coordinated global action is essential to address these challenges. Emphasising on the issue of global imbalances, Ms Sitharaman said that not all imbalances are alike, as some reflect differences in demographics, development stages, resource endowments and economic structures. She noted that focus should remain on excessive and persistent imbalances while recognising that the scale of domestic needs varies significantly across countries.

Highlighting India's economic progress, the Finance Minister said that the country's growth is primarily driven by domestic demand, supported by a largely market-determined exchange rate. She added that India continues to be among the world's fastest-growing major economies, with GDP growth projected to remain robust at around seven per cent over the medium term. The summit ,chaired by French President Emmanuel Macron, brought together leaders of advanced and emerging economies, including the G7 nations such as India, Brazil, China, Kenya, South Korea and the International Monetary Fund.

**SHIVANG/SUPARNA/1923 HRS**

**SJ MP-I 24.06.2026**

**REV. GOYAL-USTR MEET**

India and the United States opened high-level trade talks, to salvage and recalibrate a proposed bilateral trade agreement after changes in US tariff policy disrupted a framework negotiated earlier this year. Commerce and Industry Minister Piyush Goyal met United States Trade Representative Jamieson Greer and US Ambassador to India Sergio Gor in New Delhi yesterday. **More form our Correspondent:-**

***Both sides are aiming to conclude an interim trade pact before 24th July, when Washington's temporary 10 per cent tariff on imports from trading partners is set to expire. On February 20, the US Supreme Court struck down sweeping tariffs. This led the***

***US administration to impose a temporary 10% tariff under Section 122 of the Trade Act on all countries for 150 days starting February 24, which is due to expire on July 24. Following a de-escalation in bilateral trade tensions, the U.S. reduced the reciprocal tariff on most Indian goods to 18% and removed a previous 25% penalty tariff. India had also proposed reducing or eliminating tariffs on a range of US industrial and agricultural goods, including dried distillers' grains, red sorghum for animal feed, tree nuts, fruits, soybean oil, wine and spirits, among others.***

Earlier, Mr Goyal said in a social media post that he was looking forward to productive discussions on the India-US bilateral trade agreement. Meanwhile, Mr Gor also shared a message on social media. He said India and the US are moving decisively towards finalising a strong bilateral trade agreement that will unlock new economic opportunities for both countries and significantly deepen the US-India economic partnership.

**<><>KAUMUDEE/CB/0502/HRS**

**NEELAM DP-I 24.06.2026**

**REV JAISHANKAR-PASSPORT DIVAS**

External Affairs Minister Dr S Jaishankar today said that the rollout of Passport Seva Programme 2.0, introduction of chip-enabled e-Passports, opening of new **Passport Seva Kendras and Post Office Passport Seva Kendras**, and record levels of passport issuance are enhancing ease of travel, expanding access to global opportunities, and empowering citizens. In a social media post, the Minister extended greetings to all Passport Authorities in India and abroad on the occasion of the 14th Passport Seva Divas. Dr Jaishankar also reaffirmed the Government's commitment to keep making passport services delivery faster, more transparent and accessible, guided by the vision of 'Surakshit Passport, Sugam Seva, Sashakt Nagrik'.

**RISHU/1050 HRS**

**GAURAV DP-I 24.06.2026**

**YOUTH PARLIAMENT-PRIZE DISTRIBUTION (TAKE SUITABY)**

The Prize Distribution Function of the 36th National Youth Parliament Competition, 2025-26 for Kendriya Vidyalayas will be held in New Delhi tomorrow. Minister of State for Parliamentary Affairs Arjun Ram Meghwal will preside over the function and distribute the prizes to the prize-winning students and Vidyalayas.

The Ministry of Parliamentary Affairs has been organizing Youth Parliament Competitions in Kendriya Vidyalayas for the past 38 years. Under the scheme of the National Youth Parliament Competition for Kendriya Vidyalayas, the 36th Competition in the series was organized during 2025-26 among 200 Vidyalayas spread over 25 regions of Kendriya Vidyalaya Sangathan, all over India. The Youth Parliament Scheme aims at inculcating among the young generations the spirit of self-discipline, tolerance of diverse opinions, righteous expression of views, and other virtues of a democratic way of life.

**<><>AMAN/RISHU/1107 HRS**

**SJ::SWATI MP-I**
**24.06.2026**
**NITI AAYOG REPORT**

Vice Chairperson of NITI Aayog Dr Ashok Kumar Lahiri has said that the total trade of India has grown by 5.4 per cent in the last quarter. *Dr Lahiri* said this while releasing the latest Edition of the Trade Watch Quarterly report in New Delhi. The Vice Chairperson added that India's exports reached 1.84 trillion dollars and imports grew by 6.5 per cent in the last quarter. Talking about the situation in West Asia, he said that the crisis was temporary and expressed hope that soon peace will prevail in the world.

**(BYTE ASHOK KUMAR LAHIRI)**

The report released today gives an analysis of India's role in Global Trade, primarily focusing on Pharmaceutical trade.

**<>CB/BISHAL/SAMARTH/0443 HRS**

**GAURAV DP-I**
**24.06.2026**
**INDIAN EMBASY IRAN- ADVISORY**

The Indian Embassy in Tehran has issued a revised advisory for Indian nationals in view of the improving security situation in the country.

The Embassy noted that despite the recent positive developments, Indian nationals should continue to avoid all non-essential travel to the country until further notice. The Embassy said, Indian citizens currently residing in Iran, as well as those required to travel to Iran for unavoidable reasons, are advised to exercise a high degree of caution, remain vigilant and maintain constant situational awareness. It also urged them to closely follow local developments through credible sources and comply with instructions issued by local authorities.

The Embassy further advised all Indian nationals currently in Iran, as well as those planning to travel to the country, to register their details with the Embassy. It also urged them to regularly monitor The Embassy's official website and social media platforms for updates and further advisories.

For assistance, the Embassy has issued emergency helpline numbers: **+98 91 28 10 91 15, +98 91 28 10 91 09, +98 91 28 10 91 02** and +**98 99 32 17 93 59**. Indian nationals can also contact the Embassy through email at **cons.tehran@mea.gov.in <mailto:cons.tehran@mea.gov.in>.**

**<><><> VISHNU/1145 HRS**

**SJ MP-I 24.06.2026**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has said that conditions are favourable for further advance of southwest monsoon into parts of Maharashtra, Chhattisgarh and Madhya Pradesh during the next two days. The Met Department has forecast heavy to very heavy rainfall over Coastal Karnataka, Konkan and Goa over the next three days. According to IMD, Assam, Meghalaya, Interior Karnataka, Madhya Maharashtra, Odisha, Sub Himalayan West Bengal, Sikkim and Telangana are expected to witness heavy rainfall today. The weather agency has predicted thunderstorms and lightning over parts of Delhi, Punjab, Haryana, Chandigarh, Bihar, Rajasthan, Jharkhand, Jammu and Kashmir, Ladakh, Uttarakhand and the Northeastern states today. Similar conditions are expected over Andhra Pradesh, Tamil Nadu, Kerala, Mahe, Konkan, Goa, Lakshadweep, Madhya Pradesh, Maharashtra and Andaman and Nicobar Islands for the day. Meanwhile, heat wave conditions are expected to prevail over East Madhya Pradesh, East Uttar Pradesh and Vidarbha till tomorrow.

**<><>RISHU/0628 HRS**